## లయన్స్ మరియు లియో క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




యాడికి, ఫిబ్రవరి 24(అనంత ప్రభ)

లయన్స్ మరియు లియో క్లబ్ వారి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు వారి సహకారంతో రాయలచెరువులోని లయన్స్ క్లబ్ ఆఫీస్ నందు ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా సూర్యనారాయణ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో 60 మంది పాల్గొనగా 25 సభ్యులు మాత్రమే ఆపరేషన్లకు పంపించడం జరిగిందని, ప్రతి నెల శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు వారి సహకారంతో ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నందున చాలామంది పేదవారు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు, అలాగే వైద్య శిబిరానికి వచ్చిన అందరికీ హొటల్ నాగేంద్ర భోజన వసతి కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చాటట్ ప్రెసిడెంట్ రవి ప్రసాద్, లయన్ ఇస్మాయిల్ , లయన్ అల్లా బకాష్, లయన్ శేషానందరెడ్డి, లయన్ మురళీకృష్ణ, లయన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి ట్రైనీకి గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం




కూడేరు, ఫిబ్రవరి 24 (అనంతప్రభ )

కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు గత ఆరు రోజుల నుండి నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్ల శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం, అంగన్వాడీ టీచర్లకు శిక్షణ ఇస్తున్న ట్రైనర్స్ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంగన్వాడి సూపర్వైజర్ రాజేశ్వరి, ట్రైనర్లు ప్రసాద్,రమణ ప్రసాద్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ట్రైనర్ రమణ ప్రసాద్ మాట్లాడుతూపిల్లలలో సృజనాత్మకతను పెంపొందిస్తూ,వారిని ప్రేరేపించడం కోసం ప్రతిరోజు కొన్ని ఆక్టివిటీస్ పిల్లలకు నేర్పించాలని ఉద్దేశంతో, వారిలో ఆసక్తిని పెంపొందించడం కోసం అంగన్వాడి టీచర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు, అందులో భాగంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి వాటి యొక్క ప్రాముఖ్యతను అంగన్వాడి టీచర్లకు తెలియజేశారు, పట్టభద్రులైన అయిన అంగన్వాడీ టీచర్లకు గ్రాడ్యుయేషన్ పట్టాను అతిథుల ద్వారా అందింపజేశారు, అంగన్వాడి సూపర్వైజర్ రాజేశ్వరి మాట్లాడుతూ ఎన్డీఏ కూటిమి రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్లకు ఆరు రోజులపాటు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఈ అవకాశాన్ని అంగన్వాడి టీచర్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో ట్రైనర్లు రమణ ప్రసాద్, ప్రసాద్, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు

## నేడు ఇప్పేరు లో ముస్లింల నూతన మసీదు ప్రారంభం




కూడేరు, ఫిబ్రవరి 24 (అనంతప్రభ )

కూడేరు మండలం ఇప్పేరు గ్రామం గ్రామపంచాయతీలోని నూతన మసీదును ప్రారంభిస్తున్నట్లు కార్యనిర్వాహకుడు అల్లా బకాష్ విలేకరులకు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ

ముస్లిం మత పెద్దలు ద్వారా మంగళవారం నూతన మసీదు ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలియజేశారు, తమ సొంత స్థలమునందు జన్మించిన గ్రామంలోఇప్పేరులో దాదాపు 20 లక్షల వ్య యంతో నూతన మసీదు నిర్మాణాన్ని చేపట్టినట్లు ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు, ముస్లిం సోదరులు నమాజ్ ప్రార్థన చేసుకోవడానికి వీలుగా విశాలమైన ప్రదేశం లో అన్ని హంగులతో, నిర్మించడం జరిగిందని మసీదు నందు నీటి సౌకర్యం, స్నానపు గదులు, మరుగుదొడ్లు, నిర్మించినట్లు తెలిపారు, ఈ మసీదు ప్రారంభోత్సవానికి మండలం లోని ముస్లిం సోదరులతో పాటు మత పెద్దలు జిల్లా నలుమూలల నుంచి కూడా హాజరవుతున్నట్లు తెలియజేశారు, మత పెద్దలు, ప్రజలు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై ప్రారంభోత్సవాన్ని దిగ్విజయం చేయాల్సిందిగా ఆయన పత్రికా ముఖంగా కోరారు.

## -జిల్లా కోర్టు సంచలన తీర్పు
## హత్య కేసులో ఐదుగురు యువకులకు యావజ్జీవ కారాగార శిక్ష

ఉరవకొండ, ఫిబ్రవరి 24 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లాలో సంచలనం రేపిన యువకుని హత్య కేసులో జిల్లా కోర్ట్ సంచలన తీర్పు వెలువరించింది. నార్పలకు చెందిన పవన్ కుమార్ ను 2022 ఏప్రిల్ 12వ తేదిన దారుణహత్య గురయ్యాడు. ఈ హత్య చేసింది పవన్ కుమార్ స్నేహితులేనని పోలీసులు అప్పట్లోనే గుర్తించారు. పవన్ కుమార్, షాజిద్ మంచి స్నేహితులు. అయితే వారి మధ్య విబేధాలు రావడంతో షాజిత్ అతని స్నేహితులు పవన్ ను చంపుతామని బెదిరించారు. 2022 ఏప్రిల్ 12వ తేది మధ్యాహ్నం నార్పలలో వీరి మధ్య గొడవ జరిగింది. దీనిని మనసులో పెట్టుకుని సాజిత్ అతని స్నేహితులు అదే రోజు రాత్రి స్టీల్ రాడ్, రెండు కట్టెలు తీసుకొని దారుణంగా కొట్టి చంపారు. పవన్ ను చంపే సమయంలో వారు వీడియో కూడా తీసుకున్నారు. ఇందులో నాగేంద్ర తన సెల్లో రికార్డ్ చేసి సుధాకర్ సెల్ కు ఫార్వర్డ్ చేశాడు. అందులో " సుధాకర్ అంటే ఒక బ్రాండ్" అంటూ రాడ్ తో ఇష్టానుసారంగా కొట్టే దృశ్యాలు ఉన్నాయి. ఈ వీడియో సోషల్ మీడియాలో హల్చల్ చేసింది. ఈ కేసుకు సంబంధించి జిల్లా కోర్టులో విచారణ జరగ్గా ఇవాళ తీర్పు వచ్చింది. హత్య చేసిన ఐదు మంది జీవిత ఖైదుతో పాటు 20వేల జరిమానా విధించింది. ఇందులో ముద్దాయిలందరూ 25 సంవత్సరాల లోపు యువకులు కావడం ఇక్కడ గమనార్హం...తన కొడుకును నిర్ధాక్షణంగా చంపిన ఐదుగురికి శిక్ష పడిన అనంతరం తమకు న్యాయం జరిగిందంటూ పవన్ కుమార్ తల్లిదండ్రులుతెలిపారు

## బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆయకట్టు దారులకు గ్రామ పెద్దల ఆహ్వానం





యాడికి, ఫిబ్రవరి 24(అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామికి త్వరలో జరగబోయే బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆయకట్టు దారులతో కలిసి ఆలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య తదితరులు త్వరలో జరగబోయే శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆనవాయితీగా వస్తున్న ఆయకట్టు దారులకు తాంబూలాలు ఇచ్చి ఆహ్వానం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరం కలిసి స్వామివారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు హరి స్వామి, యాడికి ఎస్ఐ రమణయ్య, తిరంపురం నీలకంఠ, విశ్వనాథ్, గుండా నారాయణస్వామి, దడియాల ఆది, కోడూరు నీలకంఠారెడ్డి, తాంద్ర విక్రమ్, వెలిగండ్ల ఆదినారాయణ, రూపునేని రాజశేఖర్, ఉడుముల లక్ష్మయ్య, జానపాటి రాజు,మద్దాల సుబ్రహ్మణ్యం, చిట్టెపు చంద్రశేఖర్ రెడ్డి, సుభాన్, బంగారు బాల, పోలా రంగా, పల్లా చితంబరి, కలమడి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు

## బాలికలకు సమగ్ర స్వీయ రక్షణ శిక్షణ కార్యక్రమం







యాడికి, ఫిబ్రవరి 24(అనంత ప్రభ)

యాడికి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలోనూ, మోడల్ స్కూల్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జిల్లా కలెక్టర్ శ్రీ వినోద్ కుమార్ మరియు అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న ఆదేశానుసారం తాడపత్రి సిడిపిఓ సాజిదా బేగం ఆధ్వర్యంలో బాలికలకు స్వీయ రక్షణ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుతున్న బాలికలకు స్వీయ రక్షణ శిక్షణ కార్యక్రమం ఉపయోగపడుతుందని, స్వీయ రక్షణ మరియు స్వీయ అభివృద్ధి కోసం జీవిత నైపుణ్యాలతో సహా కొన్ని స్వీయ రక్షణ నైపుణ్యాలను తమలో తాము పెంచుకోగలరని, బాలికలకు స్వీయ రక్షణ శిక్షణ ద్వారా మానసికంగా, మేధోపరంగా, శారీరకంగా మరియు ఆధ్యాత్మికంగా బలంగా మారడానికి సహాయపడుతుందని, విశ్వాసం, క్రమశిక్షణ, పరిస్థితులపై అవగాహన మొదలైనవి ఏర్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారి నిర్మల, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ్ కుమారి, ప్రధానోపాధ్యాయుడు నాగన్న, నారాయణమ్మ, దస్తగిరి, విజయకుమారి, కల్చరల్ టీం మొదలైన వారు పాల్గొన్నారు

## ఉరవకొండ నేర ఘటనలపై చర్యలేవి?
### - స.హ.చ సెక్షన్ 6(1)ద్వారా దరఖాస్తుదారుడు మాలపాటి శ్రీనివాసులు ప్రశ్నల పరంపర.



ఉరవకొండ, ఫిబ్రవరి 24 (అనంత ప్రభ)

మునపటి ఎస్ఐ వెంకటస్వామి హయాంలో జరిగిన వరుస 25 నేర సంఘటనలపై తీసుకున్న చర్యల వివరాలు కోరుతూ మాలపాటి శ్రీనివాసులు అనే సహచ దరకాస్తుదారుడు తేదీ 6-11 -24 నాడు రాష్ట్ర డిజిపి వారికి సహచ లోని సెక్షన్ 6(1) కింద సమాచారం కావాలని అభ్యర్థించారు. రెండవ అంశంగా 2022-2023,2023-2024,2024-2025 సంవత్సరాల్లో ఉరవకొండ స్టేషన్ పరిధిలో జరిగిన ఆస్తుల చోరీలు, గృహ, షాపుల ధ్వంసం చేసి చోరీలు, వాహన చోరీల పూర్తి వివరాలు అలాగే ఆస్తుల రికవరీలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఆ దరఖాస్తులు మాలపాటి శ్రీనివాసులు కోరారు. మూడవ అంశంగా జిల్లాలోనే ఉరవకొండ స్టేషన్ పరిధిలోని ప్రతి ఏడాది దొంగతనాలు నేరాలు పెరగటానికి సమగ్ర కారణాలు తెలపాలన్నారు. నాలుగో అంశంగా నేర నియంత్రణ చర్యల్లో భాగంగా ఏమైనా యాంటి తెఫ్ట్ స్క్వాడ్ ఏర్పాటు చేశారా? తదనుగుణంగా తీసుకున్న చర్యల సంపూర్ణ వివరాలు సమర్పించాలని దరఖాస్తుదారుడు మాలపాటి శ్రీనివాసులు రాష్ట్ర డిజిపిని కోరడమైనది.

రాష్ట్ర డిజిపి స్పందించి సహ చట్టం 6 (3 )సెక్షన్ కింద సంబంధిత కోరిన సమాచారాన్ని పొందటానికి అనంత జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ వారికి ఆ దరఖాస్తును బదిలీ చేసినట్లు డీజీపీ కార్యాలయం తనకు పంపిన లేఖలో పేర్కొన్నట్లు దరఖాస్తుదారుడు మాలపాటి శ్రీనివాసులు తెలిపారు

## షెచ్చంపల్లి తండాలో నాటు సారా నిర్మూలన అవగాహన కార్యక్రమం



ఉరవకొండ, ఫిబ్రవరి 24 (అనంత ప్రభ)

ఉరవకొండ మండలం నందు శైక్షనిపల్లి తాండా గ్రామం లో నాటుసారా నిర్మూలనకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవోదయం కార్యక్రమం లో భాగంగా ఉరవకొండ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్. రవిచంద్ర, గ్రామ సర్పంచ్, వీఆర్వో లలో కలిసి అవగాహన గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ నవోదయం కార్యక్రమం లో భాగంగా స్టేషన్ పరిధిలో నాటుసారా నిర్మూలనకు రెవెన్యూ, పోలీసు, గ్రామ పెద్దలు, యువత మరియు మహిళల సహకారంతో కృషి చేస్తున్నామని, నాటుసారా తాగితే కలిగే అనర్థాలను, దుష్ప్రభావాలను వివరించి, సారకు దురమవ్వలని గ్రామస్తులను కోరడమైనది. అలాగే సారా తయారీదారులు, అమ్మకందారులు పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాత సారా నేరస్తుల పైన నిఘా ఉంచామని, మరల నేరంకు పాల్పడకుండా ఉంటూ సత్ప్రవర్తనతో ఉండాలని సూచించడమైనది. సారా తయారీదారులు గురించి, తయారీదారులకు బెల్లం సరఫరా చేసే వారి గురించి, అమ్మేవారి గురించి సమాచారం తెలియచేయాలని, వారి వివరములు గొప్యంగా ఉంచుతామని గ్రామస్తులను కోరారు. గ్రామ సర్పంచ్ లింగన్న మాట్లాడుతూ సారాకు దురమవ్వాలని, ఆరోగ్యము, కుటుంబాలను భాగుచేసుకోమని సూచించారు. విఆర్వో ఉలిగప్ప మాట్లాడుతూ సార వదలిపెట్టి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కుటుంబాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. తదుపరి నవోదయం పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ ఐ వీరస్వామి, సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## సీపీఐ శింగనమల మండలసమితి అధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం దగ్గర ధర్నా




శింగనమల, ఫిబ్రవరి 24 (అనంత ప్రభ)

గ్రామాలలో చాలామంది నిరు పేదలు ఇంటి స్థలాలు లేక ఓక్కోక ఇల్లులో రెండు మూడు కుటుంబాలు ఇరుకు గదులలోజీవనము చేసుకుంటు ఇబ్బందులు పడుచున్నారు ఇంటినిర్మాణినికి లబ్ధిదారుల దగ్గర నగదులేక ప్రభుత్వము ఇచ్చేనగదు మెత్తము సరిపోక, అనేకఇబ్బందులు ఎదుర్కోంటున్నారు ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి లబ్ధిదారులకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ప్రకారం జీవించే అనుగుణంగా ఉండే స్థలాలను ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు కానీ ప్రైవేటు స్థలాలు కానీ గుర్తించి వారికి స్థలాలు ఇచ్చి ప్రభుత్వమే గృహ నిర్మాణానికి 5 లక్షలురూపాయలు కంకర ,సిమెంట్ ,ఇనుము వస్తువులను ఉచితంగా అందించాలనిక్షేత్రస్థాయిలో ఇంటింటీకీ సచివాలయము సిబ్బంది పరిశీలననివేశన స్థలాలు,లేని వారిని పక్కాగృహాలురానివారినిగుర్తించిఆన్ లైన్ అర్జీలను నమోదుచేసి అర్హులంధరికీ న్యాయము చేయవలసిందిగాభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా డిమాండ్ చేస్తున్నాం.కార్యక్రమములో సీపీఐ నాయకులుమధుయాదవ్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, నారప్ప, చంద్రశేఖర్, మునిస్వామి, రామ సుబ్బారెడ్డి,బండివెంకటరాముడు, రామాంజనేయులు, ఆదినారాయణ, నల్లప్ప, సుంకన్న, శ్రీనివాసులు, రామ లక్ష్మి ,నాగవేణి ,లక్ష్మక్క, మల్లక్క, రమా దేవి, తదితరులు

## రైతుల రక్తాన్ని జలగలాగా పీల్చుకుంటున్న బుక్కరాయసముద్రం సర్వేయర్ ప్రతాప్ రెడ్డి




అనంతపురం, ఫిబ్రవరి 24 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా బుక్కరయాసముద్రం మండలం కేకే అగ్రహారం గ్రామానికి చెందిన రైతు ఎర్రి స్వామి తన భూమి సబ్ డివిజన్ కోసం నెల క్రితం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వ సర్వేర్ ప్రతాప్ రెడ్డి ప్రభుత్వానికి సంబంధంలేని హర్ష అనే ప్రైవేట్ వ్యక్తి నీ సర్వేయర్ గా పెట్టుకొని డబ్బులు 6000 రూపాయలు వసూలు చేసి కాలయాపన చేస్తూ ఈ విషయంపై రైతు ప్రశ్నించగా సబ్ డివిజన్ కావాలంటే ఇంకా అదనంగా 30,000 ఇస్తే వెంటనే సబ్ డివిజన్ చేస్తామని హర్ష అనే వ్యక్తితో ప్రతాప్ రెడ్డి బాధిత రైతుకు చెప్పించినట్లు మీడియాకు వెల్లడించిన రైతు ఈ విషయం పై ఎర్రి స్వామి స్థానిక ఎమ్మార్వో ని ప్రశ్నించగా నాకు ఎటువంటి సంబంధం లేదంటూ చేతులెత్తేసిన బుక్కరాయసముద్రం ఎమ్మార్వో కావున విషయంపై కలెక్టర్ గాని ఆర్డీవో గాని స్పందించి తనకు న్యాయం చేయాలని మీడియా ముఖంగా కోరవడం జరిగింది.

## వీరశైవ ధర్మం ఎంతో ఆచరణీయం. ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్ర స్వామి



ఉరవకొండ, ఫిబ్రవరి 24 (అనంత ప్రభ)

వీర శైవ ధర్మం ఎంతో ఆచారణియమని ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ స్వామి పిలుపునిచ్చారు. వీరశైవుల సర్వ సభ్య సమావేశం పాటిల్ నాగన్న గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా గవిమఠ సంస్థాన ఉత్తరాధికారి శ్రీ రాజేంద్ర స్వాముల వారు పాల్గొని ఈ భూమి మీద అన్ని ధర్మలలోకెల్లా

వీరశైవ ధర్మం ఎంతో ఆచరణ యోగ్యమైనదని ఈ ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని తెలిపారు. అలాగే రాబోవు కరిబసవ స్వామి రథోత్సవం కార్యక్రమంలలోను వీరాశైవులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నియోజకవర్గ వీరశైవ సంఘము కార్యదర్శి పాటిల్ నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ సంఘము బలోపేతానికి ప్రతి ఒక సభ్యుడు సహకరించి గ్రామ,మండల కమిటీలను ఏర్పాటు చేయడానికి పెద్దలందరు కృషి చేయాలని, అదేవిదంగా వీరశైవుల ఉరవకొండ పట్టణంలో గల వీరశైవ కల్యాణ మండపం నూతన కమిటీ ని ఏర్పాటు చేయడానికి పాత కమిటీ సభ్యులు పాల్తూరు శంకర్,వెలుగొండ అంగడి శంకరప్ప,సుధాకర్ రెడ్డి మరియు జనరల్ బాడి సమావేశంలో పాల్గొన్న సభ్యులందరు కొత్త కమిటీని ఎన్నుకొనుటకు ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీ యూపీ పాఠశాల స్థలం లో గొర్రెలు, బర్రెలను ఖాళీ చేయించండి. .



ఉరవకొండ, ఫిబ్రవరి 24 (అనంత ప్రభ)

విడపనకల్లు మండలం ఉండ బండ గ్రామము లోఎంపీ యూ పీ పాఠశాల స్థలము లో గొర్రెలు, బర్రెలను అక్రమంగా పల్లి రామలింగ కట్టేస్తున్నాడని, తక్షణమే ఖాళీ చేయించాలని, ఉండ బండ గ్రామస్తులు అనంతపురం ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో పిర్యాదు చేశారు. ఈ విషయం అనేక మార్లు ఎంఈఓ కుఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వారు ఆరోపించారు.

పీర్ల గుడి సమీపంలో ఉండడం తో పాఠశాల ప్రాంతం దగ్గరగా ఉండడం పశువులు, గొర్రెలు, కట్టేయడడం తో పాఠశాల ప్రాంతం అంతా దుర్గంధం వెదజల్లుతుందన్నారు.. ఎమ్మార్వో పోలీసులు , ఎం ఈ ఓ కి చోద్యం చూస్తున్నారని ధ్వజ మెత్తారు.

## ఉరవకొండ ఎస్.కె గవర్నమెంట్ హై స్కూల్ కు పర్మినెంట్ గా ఉండేలా హెచ్ఎం ను నియమించండి



ఉరవకొండ, ఫిబ్రవరి 24 (అనంత ప్రభ)

ఎస్.కె గవర్నమెంట్ హై స్కూల్ కమిటీ చైర్మన్ బి గోపాల్ మాట్లాడుతూ ఉరవకొండలో ఎంతో ప్రసిద్ధి ప్రకృత కలిగినటువంటి ఎస్కే గవర్నమెంట్ హై స్కూల్ నందు గత రెండు సంవత్సరాలుగా ఇక్కడే పర్మినెంట్ గా హెచ్ఎం లేకపోవడం ఇక్కడ ఉన్న పర్మినెంట్ హెచ్ ఎం కి బొమ్మన్ హాల్ మండలం ఎంఈఓ గా ఇంచార్జ్ ఇవ్వడం వలన ఇక్కడ లేక విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు చాలా ఇబ్బందులకు గురికావలసి వస్తుందన్నది. ముఖ్యంగా మార్చి 17వ తేదీ నుండి పదవ తరగతి పిల్లలకు పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నవి పిల్లలు మంచి మార్కులతోపాస్ కావాలంటే హెచ్ ఏం మరియు ఉపాధ్యాయులు ఇరువూరు కలసి సరైనప్లాన్ తో పిల్లలను చదివించాల్సి ఉంటుంది. కావున ఉన్నంతాధికారులు తగు చర్య తీసుకొని వీలైనంత తొందరగా హెచ్ఎం ని పర్మినెంట్ గా ఇక్కడే ఉండేలా నియమించవలసినదిగా కోరుతున్నాను.

## రాజ్యాంగం పుస్తకాలని ఆవిష్కరించిన జేఎన్టియు వైస్ ఛాన్సెలర్ హెచ్ సుదర్శన్ రావు



తాడిపత్రి , ఫిబ్రవరి 24 (అనంత ప్రభ)

సమాచారం హక్కు చట్టం పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షులు ఎ హొనూరప్ప, ఉపాధ్యక్షులు కోటేగంటి నబి రసూల్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా ప్రెసిడెంట్ ఎ , హొనూరప్ప, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కోటి గంటి నబి రసూల్ ,ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా , జేఎన్టియు వైస్ ఛాన్సెలర్ హెచ్ సుదర్శన్ రావు , జెఎన్టియురిజిస్టర్ ఎస్ కృష్ణయ్య , భారత రాజ్యాంగం పుస్తకాలని ఆవిష్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ రామలింగయ్య , జిల్లా కార్యదర్శి మనోజ్ కుమార్,పాముదాయ్ భాను ప్రకాష్, , కమిటీ సభ్యులు పాల్గొన్నారు